# కోడలు

'రామూ, బావకు ఒక వుత్తరం వ్రాయి నాయనా. లక్ష్మిని తీసుకొని పండగకి ఒకసారి వచ్చి పొమ్మనమని. పిల్ల వెళ్ళి పదినెలలయింది. పదిరోజులపాటు వుండి పోతుంది' అన్నది సుభద్రమ్మగారు కొడుకుతో.

'అమ్మా, కూతురును చూడవలెననివుంటే నీవే ఒకసారి పోయిరాగూడదూ' అన్నాడు రామం చూస్తున్న పేపరు అవతల వేస్తూ.

'అదేమిటిరా. నీకుమటుకూ లేదూ చెల్లెలును చూడవలెననీ. కొత్తగా కాపురానికి వెళ్ళినపిల్ల. పదినెలలయినా మళ్ళీ మన యింటికి తీసుకరాకపోతిమి. అసలు శెలవు పెట్టి నీవే ఒకసారివెళ్ళి చెల్లెలునూ బావనూ తీసుకవస్తా వనుకున్నాను. శెల వివ్వరన్నావు కనుక నే ఒక వుత్తరంముక్కన్నా వ్రాయిస్తే బాగుంటుందనుకున్నాను. అంతే గాని నే నేమని వెళ్లేదిరా అమ్మాయిదగ్గరకు? అని అన్నది తల్లి కుమారునితో.

'అదిగాదమ్మా. పండగకు రమ్మనంగానే సరిపోయిందా. వాండ్లూ రైళ్ళకు బోలెడంత తగలేసి రావాలి. పైగా వాండ్లను పదిరోజు లుంచుకొని సాగనంపటానికి మనకూ వంద రూపాయలయినా వదుల్తవి. ఎందుకుచెప్పు యిప్పు డింత ఖర్చు. నీవు వెళ్ళివస్తే పాతికరూపాయలతో పోతుంది.'

'అబ్బాయి. అన్నింటికీ ఖర్చంటే ఎలాగురా. అయ్యే ఖర్చులలో యిదీ ఒకటి. మరి అక్కలూ, చెల్లెండ్లూ అని వుంటే ఇటువంటి ఖర్చు లెలా తప్పుతవిరా. దానికీ అక్కడ ఇన్నాళ్లుగావుంటే ఎలాగుందో. పదిరోజులు మనదగ్గరుంటే దానికీ సరదాగా వుంటుంది. నువ్వూ నేనూ తప్ప దానికి మటుకు యింకెవ్వరున్నారురా.'

'అమ్మా. యింకా నీకు పిచ్చిగాని దాని భర్తతో అది హాయిగా కాలక్షేపం చేసుకుంటున్నదిగదా. ఎందుకే ఇప్పుడీవంతాను. అయినా దానికి మనలను చూడవలెనని వుంటే అదే వస్తుంది బావతోచెప్పి'

'అదేమిటిరా. బావ పంపుతాడా. మీ అన్నయ్య వుత్తరం వ్రాస్తే పోదువుగానిలే అని అనడూ. పిలుపులేనిదే ఎలాగొస్తుందిరా ఎంత పుట్టింటికయినానూ. ఒక వుత్తరం వ్రాయి నాయనా. అయ్యే ఖర్చు లేమిటో ఆ పాలంలోవచ్చే మక్తాలో వాడుదువుగానిలే. నీ జీతం డబ్బులో దమ్మిడీగూడా యివ్వ నక్కర్లేదులే' అని నిష్ఠూరమాడింది సుభద్రమ్మగారు.

'అదేమిటమ్మా అలాగంటావు. నాజీతం డబ్బులు మనకు సరిపోతేగదా పొలంపైకం నీకివ్వటానికి. ఈరోజుల్లో జీతం డబ్బులతోనే కాపురం గడిపేవాండ్లెక్కడున్నారమ్మా. ఆ పొలాలమక్తా కలిస్తేనే ఇల్లు గడవటం కష్టంగా వుంది. నీకు తెలియని దేమున్నదిచెప్పు. మొన్న నీ కోడలికి జబ్బుచేస్తే డాక్టరుకు డబ్బివ్వలేక నేగదా వాండ్ల అమ్మగారింటికి పంపింది. దానికి ఎలాగయినా యీ పండక్కి ఒక పట్టుచీరె తీగావలెనని అనుకున్నాను. ఆమాత్రం అయినా యివ్వలేకపోతే యిహ పెండ్లి చేసుకున్న దెందుకు చెప్పు? అని తల్లివంక చూశాడు రామం.

---

**శ్రీ తన్నీరు లక్ష్మీనారాయణ**

---

'అబ్బాయి రామూ ఎంత తెలివితక్కువరా నీకు. మీ అత్తారికేం లక్షాధికారులు. వాండ్లమ్మాయికి ఎంతయినా పెటగలరు. పయిగా నీకుగూడా సాయం చేయగలరు. వాండ్లకేంలోటని నీవు నీ పెండ్లానికి చీరెలూ సొమ్ములూ యివ్వాలిరా. ఏదో కలసంబంధం అనిచేస్తే నీవుగూడా యిలాగంటే యిహ మనలక్ష్మికి ఎవరున్నారురా. యీసారికి నామాట విని గట్టిగా రమ్మనమని వుత్తరం వ్రాయి నాయనా. పండక్కి నలుగురూ యింట్లోవుంటే ఎంతో యిదిగా వుంటుంది నాకు' అని అన్నది సుభద్రమ్మగారు.

'అయితే మేముంటే చాలదన్నమాట. అవునులే. ఎంతయినా తల్లికి కూతురుమీద వుండేప్రేమ కొడుకుమీద ఎందుకుంటుందీ. నాకష్టాలు నీకెందుకూ. కూతురూ అల్లుడూ వచ్చి మేసిపోతే నీకంతే చాలు. ఇవతల చచ్చేది నేనేగా' అంటూ కుర్చీలోంచి లేచాడు రామం.

'ఎందుకురా అలా విసుక్కుంటావు. చిన్నప్పటినుంచీ అన్నయ్యా, వదినే అంటూ నీవన్నా, నీ పెండ్లామన్నా అంత యిదయ్యే లక్ష్మి అంటే నీకెందుకురా అంత కోపం? తిని పోతేనే ఖర్చుని లెక్కలువేస్తే ఎలాగురా. అన్నింటికీ రూపాయల జోలి తెస్తే యిహ తల్లీ కూతురనీ - అన్నా చెల్లెలూ - అనీ అనుకోటం దేనికిరా. ఏదో సర్దుకొని అన్నివిధాలా సమర్థుడవని అనిపించుకోవాలెగాని డబ్బుకోసమని సంబంధం మానుకుంటారురా ఎక్కడయినా. బాగానే వుంది నువ్వాను. నీ మాటలూను. నీవు వ్రాయకపోతే ఎవరిచేతనన్నా నేనే వ్రాయించుకుంటాలే? అంటూ సుభద్రమ్మగారు లోనికి వెళ్ళారు.

## 2

'ఏమిటి లక్ష్మీ, ఇవ్వాళ యింత హుషారు' అన్నాడు శేఖరం ఆఫీసునుంచి వచ్చి కోటువిప్పుతూ వంటయింట్లో కూనిరాగాలు తీస్తున్న లక్ష్మితో.

'ఏమండోయి వచ్చారూ. ఇంత ఆలస్యం చేశారేం యివ్వాళ. మనం రేపే మావూరు పోవాలి. పదిరోజులు ఆఫీసుకు శెలవు పెడుదురూ' అంది లక్ష్మిచేతులో వుత్తరం శేఖరాని కందిస్తూ.

'ఓహో, యిదా సంగతి. పుట్టింటిమీద ఖాలి మళ్ళబట్టే నన్నమాట యీ వుషారంతా. అయినా యీ ఆడవాండ్లకు ఎందుకో యింత మమకారం పుట్టింటిమీద'

'అదేమిటండీ. పదహారేండ్లు పుట్టి పెరిగిన యిల్లు. మా అమ్మా, అన్నయ్యా, వదినే వాండ్లను వదలి యిక్కడికివచ్చి ఏడాది గావస్తున్నది. ఒకసారి వెళ్లిరావలెనని వుండదుటండీ.'

'అయితే నేను మాత్రం మా అమ్మా నాన్నను వదలి యిక్కడుండటం లేదూ. మావూరు పోవాలెనని నాకుండ దెందుకు?'

'ఆ. అలా అంటారు కాని మీవూరు పోవలసివస్తే మీరింతకన్నా హుషారు చూపిస్తారు. సరేగాని మనం రేపే బయలుదేరాలి. పదిరోజులు శెలవు వ్రాయండి.'

'లక్ష్మీ. మా ఆఫీసు తనిఖీ కని ఆఫీసర్లు వస్తున్నట్లు తెలియపర్చారు. నాకు యిప్పుడు తీరిక చిక్కదు. నిన్ను రేపు

మెయిల్లో ఎక్కించి వస్తాను. తర్వాత పది పదిహేను రోజులలో నేనువచ్చి మళ్ళీ తీసుకవస్తాను.'

'అయితే మీకీ పదిరోజులూ భోజనం ఏలా?'

'ఆ. వీలయితే వండుకుంటాను. లేకపోతే మన హోటలు బంధువులున్నారుగా. పదిరోజుల కేం ఫరవాలేదులే. నీవుమాత్రం వెళ్ళిరా' అంటూ శేఖరం స్నానానికి వెళ్ళాడు.

భర్త రావటానికి వీల్లేకపోయెనే అని కొంచెం బాధకలిగినా అమ్మనూ అన్నయ్యనూ చూడవచ్చు గదా అన్న ఉబలాటంలో ఆబెంగ మాయమయింది లక్ష్మికి. ఎప్పుడు తెల్లవారుతుందా. ఎప్పుడు మెయిలెక్కుదామా అన్న ఆలోచనలతోనే నిద్రపోయింది లక్ష్మి ఆ రాత్రి.

## 3

'ఇదుగో. చూడు రాజ్యం. యీ చీరె నీకు నచ్చుతుందో. లేదో?' అంటూ పొట్లం చేతి కందించాడు రామం.'

'బాగుంది. ఎవరు కొనమన్నారండీ యిప్పు డీ చీరెను. అసలే డబ్బు లేక యిబ్బంది పడుతున్నారుగదా. . ఎందుకండి యింత ఖర్చుపెట్టి యీచీరె కొన్నది. ఎంత అయిందండీ యీ చీరె.'

'ఆ. ఎంతలే నూటపదిరూపాయలు. యీ మూడేండ్లకీ నీకు ఒక్క చీరెకూడా కొని పెట్టలేదే అని అనుకున్నాను. ఎప్పుడూ వుండే ఖర్చులే గదా. యీ పండక్కన్నా ఒక చీరె కొందామనుకొని కొనేశాను.'

'అయితే డబ్బెక్కడిదండీ'

'పొలాల మక్తాలకింద మొన్ననే రెండు వందలూ యిచ్చిపోయినాడు సుబ్బన్న. యింకా వుంటే ఖర్చయిపోతుందని చీరె కొనుక్కువచ్చాను'.

'అదేమిటండీ. మీ అమ్మతో చెప్పారా'

'ఆ. మొన్ననే చెప్పాను. ఇక మక్తా పయికం ఆమె కిచ్చేది లేదని'

'బాగుందండీ. పైగా ఆమె పయికం గూడా మనమే వాడుకోటమా.'

'రాజ్యం, ఆమె కెక్కడిదే పయికం. ఆ పొలంమటుకు నాదిగదూ, ఆమె మటుకేం చేసుకుంటుందీ ఆ డబ్బును. ఇన్నాళ్ళూ అవస్థపడుతున్నా జీతంచాలక ఇక యీ మక్తాగూడా ఆమెకే యిచ్చేస్తే కాపురం గడచేదట్లా రాజ్యం.'

'పోనీయండీ. ఆమె పెద్దది. యాత్రలకూ దానధర్మాలకూ ఆడపిల్లగూడా వున్నదాయె ఆమె యిష్టంవచ్చినట్లు ఖర్చు చేసుకో నివ్వరూ ఆ మక్తా డబ్బులను.'

'చాల్లే. అసలే ధరలు పెరిగి చస్తుంటే



'ఏమిటి లక్ష్మి ఇవ్వాళ యింత హుషారు' అన్నాడు శేఖరం ఆఫీసునుంచి వచ్చి కోటువిప్పుతూ.

యాత్రలూ, ధర్మాలూను. నీకు తెలియదు వూరుకో రాజ్యం' అంటూ ముగించాడు రామం తల్లిని చూసి.

'చూడండి అత్తయ్యా. పండక్కని చీరె కొన్నారుట మీ అబ్బాయి' అంటూ రాజ్యం చీరెను అత్తగారికి యిచ్చింది.

'బాగుందమ్మా. లేతరంగు. జరీగూడా నాణ్యమయిందే. పోనీలే తల్లి. యిన్నాళ్ళకు ఒక్కచీరె తెచ్చాడు. పండక్కు కట్టుకో తల్లీ' అంటూ తిరిగీ యిచ్చింది సుభద్రమ్మగారు. తల్లి ఏమీ విసుగుకోనందుకు రామానికి ఆశ్చర్యంగూడా వేసింది.

## 4

'అమ్మా, అన్నయ్య స్టేషనుకు రాలే

(౮౮-వ పేజీ చూడండి)

రామూ : ఎందుకు సార్, నాకు తెలీ కంటేను.

శివ : అయితే రామారావ్ ఓ సంగతి అడుగుతాను. బస్సులో నాపక్కన ఎవరు కూర్చున్నారు?

రామూ : ఎవరో ఆడమనిషి కూర్చుంది.

శివ : నిజం.

రామూ : నిజం సార్. బస్టాండు దగ్గర్నుంచీ నేను ఎదురుగుండా నించొనే వున్నాను.

శివ : అయితే నే నెవరితోటీ మాట్లాడ లేదన్న మాట.

రామూ : మీలో మీరే ఏదో మాట్లాడు కొంటున్నారు.

శివ : ఆహా, అలాగా. రామారావ్. నీకు కిన్నెరగారి ఇల్లు తెలుసా.

రామూ : తెలుసు. ఎందుకు.

శివ : నా ఆవిడ అక్కడే ఉంటుంది నన్నని చెప్పు. అంద చెప్పు. గాజులు మరచిపోకు. రైలు లివ్వండే.

[గాజుల చప్పుడు]

చెప్ప : ఇదుగో నా రైలు.

చిన్న : ఇందండి.

రామూ : వెళ్లొస్తాను సార్. డాక్టర్ని కూడా పంపిస్తాను.

శివ : డాక్టరెందుకోయ్, నేను బాగా నే ఉంటాను.

రామూ : తెలుసుకోండి అమ్మాయిగారూ.

శివ : అయితే బస్సులో నీకు తెలిసినవా ళ్ళెవ్వరూ నాపక్కన కూర్చోలేదంటావు.

రామూ : లేదు సార్. ఏమలా అడుగు తున్నారూ?

శివ : ఏంలేదు. వెళ్లిరా. వెళ్ళమ్మాయ్, తలుపు వేసిరా. (రామారావు వెళ్ళిపోయాక స్వగతంగా) చిన్నా ఇలారా. ఎందుకు కన్నీళ్లు!

చిన్న : ఏం లేదు నాన్నా.


అమ్మతీసుకుంటే
అనంగప్రభాయాకుతి
సుందరమైన యౌవ్వనాన్ని, ప్రకాశవంతమైన తేజస్సును, ఉత్తమమైనది, ధాతువును పునరుత్పత్తి చేయును బలహీనత చెందిన నరములకు శక్తిని, పటుత్వమును చేకూర్చును. సుఖమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదముగలసంజీవి.
30 మాత్రలు రు. 10. 15 మాత్రలు రు. 5.
మదన మంజరి ఫార్మసీ
184, మైనాబజారు రోడ్డు, మద్రాసు.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పాస్టురోడ్డు
రాజమండ్రి-ఈశ్వరరావ్ & కో. మెయిన్ రోడ్.
నెల్లూరు- ఆర్యన్ ఫార్మసీ -ట్రంకురోడ్
ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి


శివ : నాకు తెలుసులే. ఆ కన్నీళ్ళు నన్ను గురించే. అవునా.

చిన్న : కాదు నాన్నా.

శివ : అవును. నన్ను గురించే, ఏం?

చిన్న : అవును నాన్నా.

శివ : సరే, గ్లాసులో కాఫీ ఉంటేనా చూడు.

శి : ఏంరా రామూడూ.

రా : ఏం.

శి : నువ్వుగిరికాయల దొంగనైపోయావే.

రా : అంతే.

శి : ఏం లేదులే. మనస్సులో చేసిన పాపం, బంగారంతో హరించుకుపోతుందా?

చిన్న : కాఫీ లేదు నాన్నా.

నాన్నా నాన్నా ఏమిటి నాన్నా. ఏలో నువ్వే మాట్లాడుకొంటున్నావ్? అక్కా ఇలా రావే.

శి : ఏమీ లేదమ్మా. నన్ను గురించే భయపడకు. ★

## ★ కోడలు ★

(౧ వ పేజీ తరువాయి)

లేదే' అంది లక్ష్మి జట్కా దిగి యింట్లోకి వస్తూనే.

'అదేమిటి లక్ష్మీ. ఉత్తరం ముక్క కూడా లేకుండా వచ్చేశావు. ఒక్కదానివే వచ్చేశావేమిటి' అంటూ కాళ్ళకు నీళ్ళి చ్చింది రాజ్యం.

'వారికి శెలవు దొరకలేదు వదినే. అన్న య్యను స్టేషనుకు రమ్మని టెలిగ్రాంయిచ్చి నన్ను నిన్న మెయిలెక్కించారు. స్టేష నులో అన్నయ్య కనుపించలేదు. నేనే బండీ చేసుకొని వచ్చాను' అన్నది లక్ష్మి.

ఇంతలో రామం యింటికి వచ్చాడు. 'ఏమే లక్ష్మీ. ఒన్నంగా వచ్చావా' అన్నాడు చెల్లెలుతో.

'ఆ - ఖులాసాగానే వచ్చానన్నయ్యా. బావ యిచ్చిన టెలిగ్రాం అందలేదా అన్నయ్యా' అన్నది లక్ష్మి.

"అందిందమ్మా. ఆఫీసుపని తొందరవల్ల స్టేషనుకు రాలేదు. అయినా యిది నీకు క్రొత్తచోటుగాదుగా" అన్నాడు రామం.

నాలుగయిదు రోజులు గడిచిపోయినవి. రామం చెల్లెలుతో అంతయిదిగా మాట్లాడ లేదు. లక్ష్మికి కారణం తెలియలేదు. ఒక నాడు సాయంకాలం వంటయింట్లో నున్న తల్లితో అంది. 'అమ్మా. ఎందుకమ్మా అన్నయ్య అదోరకంగా వున్నాడు. యిది వరకుమాదిరి సరదాగా మాట్లాడటమే మానే శాడు. బావనుగురించి అడగనన్నా లేదు. ఏమి జరిగిందమ్మా యీమధ్య?'

'ఏముంది లక్ష్మీ. వాడిప్పుడు పూర్తిగా మారిపోయాడు. అన్నింటికీ రూపాయలా అణాలా అంటాడు. నేనూ నువ్వూ తింటేనే అంతా అయిపోతున్నట్లు మాట్లాడు తాడు, వదినకేదైనా యివ్వాలంటే గాదమ్మాయి ఇవ్వడు. 'ఏంచేస్తాం' అని కంట తడిపెట్టింది సుభ ద్రమ్మగారు.

'అయితే వచ్చిందుకు గమ్మునమని ట్రాయింతానమ్మా. ఏదో కష్టమైనా, సుఖమైనా అక్కడే వుండిపోయ్యేదాన్ని. పోనీ మనం యిద్దరమూ పండగ వెళ్లంగానే అక్కడికి పోదాం. నీవంటే మాకేం ఎక్కువలేదమ్మా. వారుకూడా ఎంత మంచివారనుకొన్నావు. ఇక్కడ అన్నయ్యకూ బాగా తెలుస్తుంది.'

'అదేంమాట తల్లీ. నీవంటే పరిపోయింది గాని నే నెందుకమ్మా అక్కడకు. కన్న కొడుక్కే భారం అయితే పరాయమ్మ గన్న కొడుక్కుమటుకు భారంగాదూ. వద్దు లక్ష్మీ. ఏదో వచ్చివూశావు. అంతే చాలు తల్లీ. అప్పుడప్పుడు వచ్చి పోతుండమ్మా. పండగ వెళ్ళంగానే వచ్చేయాలమ్మా. పాపం ఆయన హోటలు తిండితో బాధ పడు తున్నారుగాబోలు' అన్నది సుభద్రమ్మ గారు. రాజ్యం ప్రక్కవాట్లో కూర్చొని యీ సంభాషణంతా వింటూనే వున్నది. తనభర్త తప్పుత్రోవలో వడ్డాడుగదా అని విచారించింది.

## 5

'అదేమిటి రాజ్యం పండగప్పూట క్రొత్త చీర కట్టుకోనన్నా లేదు' అంది సుభద్రమ్మ గారు కోడలితో.

'ఆ. ఎందుకులే అత్తయ్యా. అందరూ లేనిదంతుగ నాకేనేమిటి' అన్నది ముక్త సరిగా.

'బాగుందమ్మా. ఏదో మన్నుపడేవాడు కొన్నాడు. చీర కట్టుకుంటే నీకేం పోయింది వదినా' అన్నది లక్ష్మి రాజ్యంతో.

'ఊరుకో లక్ష్మీ' అని మాత్రం అన్నది రాజ్యం. ఆరాత్రి రామం అడిగాడు రాజ్యాన్ని. 'రాజ్యం. నే నెంతో సరదా పడి చీరకొంటే నీవు కట్టుకోనన్నా లేదు. ఎందుకని?'

'తర్వాత మీాకే తెలుస్తుందిలెండి' అని మాత్రం అనేసి ఊరుకొంది.

మర్నాడే లక్ష్మి తనవూరికి బయలు దేరింది.

'ఏదారాదాంగ, అమ్మాయియున్నాకే వెళ్ళి

## ★ కోడలు ★

పోతుందట. ఏదన్నా తేలికలో ఒకచీరె రవికెగుడ్డా తీసుకరా నాయనా. కట్టుకు పోతుంది? అని అడిగింది సుభద్రమ్మగారు.

'ఇప్పుడు డబ్బెక్కడ్నుంచొచ్చిందమ్మా చీరెలూ సారెలూ కొంటానికి. రైలు ఛార్జీలకే పదిరూపాయిలు ఎట్లాగా అని చస్తుంటేను. అయినా తడవతడవకూ చీరలెక్కడ్నుంచివస్తవి చెప్పు. ఏదో వచ్చి చూసి పోతే సరిపోయిందిగాని' అన్నాడు రామం.

'అబ్బాయీ. ఒక్కగా నీకొక్క కూతురు. అమ్మాయికి ఒకచీరెఅన్నా కొని పెట్టకపోతే నలుగురూ నవ్విపోరురా.'

'ఆ నలుగురూ నవ్వనీ ఏడ్వనీ-నాదగ్గర యిప్పుడు చిల్లిగవ్వన్నా లేదు.' అన్నాడు రామం. పాపం సుభద్రమ్మ చాలా నొచ్చుకొంది. ఏంచేయగలదు మరి. లక్ష్మికి అన్నీ తెలుసు గనుక ఏమీ అనుకోలేదు.

'అమ్మా. నేను వెళ్ళివస్తానమ్మా' అంటూ తల్లితో చెప్పినప్పుడు సుభద్రమ్మగారు కంట తడిపెట్టింది. అమ్మాయిని కౌగలించుకొని 'పోయిరా తల్లీ' అని మాత్రం అని వూరుకొంది.

'వదినే, వెళ్ళివస్తానమ్మా.' అని రాజ్యం దగ్గర కెళ్ళింది. 'నీ ఇష్టం లక్ష్మి. ఇదుగో ఈ చీరె కట్టుకొని మాత్రం వెళ్లు' అని అంటూ కొత్త పట్టుచీరె మడత చేతికందించింది. పసుపూ కుంకుమలతో.

'ఇదేమిటి వదినే. యీ చీరె నాకెందుకూ' అన్నది లక్ష్మి.

'నీకుగాక నాకెందుకు లక్ష్మి. మీ అన్నయ్యకు తెలియకపోయినా నాకుమటుకు తెలియవద్దా మర్యాద. ఇంటి ఆడుపడుచుకు నీకుగాని నాకుటమ్మా చీరె సారెను. నాయందు దయవుంచి కట్టుకో తల్లీ. మీ అన్నయ్య తప్పులను గూడా మరచిపో లక్ష్మి. ఆయనకు యింకా తెలియదు.' అని అంటుంటే లక్ష్మికళ్లు ఆనందంతో చెమ్మగిల్లినవి.

రామం అక్కడకు రావటం ఎవ్వరూ చూడలేదు.

'అమ్మా, లక్ష్మి. మీ వదినె నాకో చక్కని పాఠం నేర్పిందమ్మా. ఇన్నాళ్లకు మరలా నే నెవరినో నీ వెవరవో తెలియజెప్పింది. నా తప్పు క్షమించి ఇవ్వాళటికి నీ ప్రయాణం మానుకో వూ. నాలుగు రోజులు పోయినతర్వాత నేనే వచ్చి నిన్ను బావదగ్గర దిగబెట్టవస్తాను. సంసారం అంటే పెండ్లామే ననే మోహంలో పడ్డ నాకు మీ వదినె బాగా బుద్ధిచెప్పింది. తల్లీ, చెల్లెలూ అంటే ఏమిటో గూడా తెలిసి వచ్చింది' అని బొంగురుపోయిన గొంతుకతో అంటున్న రామాన్ని చూసి అంతా ఆశ్చర్యపోయినారు.

సుభద్రమ్మగారెంతో సంతోషించింది.

'అమ్మా రాజ్యం. నిజంగా నీవమ్మా కోడలివంటే' అని మాత్రం అనగలిగిందంత సంతోషంలోనూను. ★

## ★ కాలక్షేపం ★

(5-వ పేజీ తరువాయి)

జీతం పద్ధతిమీద ఏర్పాటు చేశాడు. ఆయన పూర్తి పేరు 'హంసలదీవి అప్పలాచార్యులు'. అయినప్పటికీ చిన్నపట్టణంలో ఆయనను "హంసప్ప" "హంసప్ప" అని అందరూ పిలుస్తూ ఉండేవారు. "హంసప్ప" అనేది చిన్న పేరైనా చిన్నపట్టణంలో ఆయన పెద్దపేరు సంపాదించాడు ... ఆయన శుద్ధ శ్రీవైష్ణవుడు. "శ్రీమతే రామానుజాయ నమః" అనకుండా నిద్రపోడు. నిద్రలేవడు. రామానుజాచార్యులవారు బోధించిన విశిష్టాద్వైత తత్వంలో ఆయనకు పరిపూర్ణమైన నమ్మకం ఉంది. జీవాత్మయున్ను, పరమాత్మయున్ను అయిక్యం అవుతాయి' అద్వైతసిద్ధి పొందుతాయి. పాలు నీరు కలిసి మెలిసి మిళితమైనట్లే అవుతాయి. కాని, పాలల్లోఉన్న నీరున్నూ పాలున్నూ వేర్వేరు విశిష్టతత్వాలుగానే సదా విభజింపదగినవై ఉంటాయి. ఇదే శ్రేష్ఠమైన అద్వైత సిద్ధాంతంఅనిన్నీ ఇదే విశిష్టమైన అద్వైత సిద్ధాంతమనిన్నీ హంసప్పగారు సదా వాదిస్తూ ఉండేవాడు. జీవాత్మ పరమాత్మల అద్వైత అయిక్యతత్వంలోకూడా జీవాత్మయొక్క ప్రత్యేక వ్యక్తిత్వం చెడకుండా ఉంటుందని వాదించేవాడు. అటువంటి సూక్ష్మవిషయాన్ని పాలు నీరు విడదీసినట్లుగా హంసప్పగారు అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లుగా అవలీలగా వివరించేవాడు. అంతేకాదు. హంసప్పగారు ఆలయంలో పూజ చేయించడంలో ఆరితేరిన అందెవేసినచెయ్యి. ఆయన నడుము బిగించి ఒక చేతితో గంట మోగిస్తూ మరొక చేతితో హారతి పళ్లెమును స్వామియెదుట త్రిప్పుతూ మంత్రపఠనం చేస్తూఉంటే, ఆయన త్రికరణశుద్ధిగా పూజచేస్తున్న స్థితి ప్రజ్ఞుడిని మహర్షులు కూడా హర్షిస్తారు. అటువంటి హంసప్పగారికి చిన్నపట్టణంలో పెద్ద కుటుంబం పోషించడం భారంగా ఉంది. వేణుగోపాలస్వామి కృపారసము కూడా ఆయనమీద కించిత్తయినా వరియ లేదు. అందువల్ల గుళ్లో అర్చకత్వంకంటే హాయిగా కాఫీహోటలులో పాచకత్వం మంచిదని ఎంచి గోపాలస్వామికోవెలలో నవుకరీ మానివేసి, గోపాలయ్యరు హోటలులో నవుకరీకి చేరాడు. దధ్యోదనం పులిహోర, ఆవడలు చేయడంలో ఆయన ప్రతిలేని ప్రవీణుడు. అందువల్ల ఆ జీవితం కంటె యీ జీవితం హాయిగా సాగిపోతోంది.

చలమయ్యగారి ఆలయంలో మరొక అర్చకుని యేర్పాటు చేయలేదు. భక్తితో చేసే స్వామిపూజకు జీత బత్తె మెందుకని ఎంచి చలమయ్య స్వయంగానే, సహస్రనామార్చనచేసి స్వామికి తిరుమంజనంవగైరా చేయడం ప్రారంభించాడు. కాని, హారతి యిచ్చే సమయంలో హంసప్పగారి మాదిరిగానే ఒక చేతితో గంట వాయిస్తూ, ఇంకొక చేతితో కర్పూరం వెలిగించి హారతి పళ్లెమును త్రిప్పుతూ, నోటితో మంత్రమును చదువుటకు ప్రారంభించాడు. కాని, ఒక చేతితో గంటను మ్రోగిస్తూ విగ్రహంచుట్టూ గంటను త్రిప్పినప్పుడు, అదే సమయంలో రెండవ చేతితో, కర్పూరం వెలిగించినహారతి పళ్లెమునుకూడా త్రిప్పడంఅతనికి సాధ్యంకాలేదు. అయినా, చాలా అవస్థపడి త్రిప్పడం సాగించాడు. అలవాటులేని ఔపాసనవల్ల మూతిమీసాలన్నీ తెగకాలిపోయినవన్నట్లుగా ఆ హారతి పళ్లెం తలక్రిందై, వెలిగించిన కర్పూరం క్రిందపడిపోయి వేణుగోపాలస్వామికి కట్టిన పీతాంబరం పరశురామప్రీతి అయింది. చలమయ్యగారి యింట్లోవాళ్లు యిదంతా చూచి అమంగళం అన్నారు. ఒక చేత్తో హారతి పళ్లెం త్రిప్పుతూ, ఇంకో చేత్తో గంటను మ్రోగించి త్రిప్పుతూ, ఒక పనిమూలంగా యింకోపనికి ఆటంకం అభ్యంతరం లేకుండా, తీర్థానికి తీర్థం ప్రసాదానికి ప్రసాదం అన్నట్లుగా రెండు పనులను విభజనగా రెండుచేతులతో ఏకకాలమందే చేయడం ఆచార్యులవారి అపూర్వమైన విద్యయని అంగీకరించాడు చలమయ్యకూడా. మనం రెండుపనులనూ వేర్వేరుగా మాత్రమే చేయగలం. "సత్యం, స్వాతంత్ర్యం" వేర్వేరు విశిష్టతత్వాలుగా విభజించి గ్రహించిన తత్వజ్ఞానిమాత్రం, ఆ రెండింటికీఉన్న క్షీరనీర న్యాయసంబంధమును కూడా నిరూపిస్తాడు. అటువంటి విచక్షణజ్ఞానం గలది హంస. బ్రహ్మాండనాయకు డైనప్పటికీ, అటువంటి "నైపుణీ జనిత మహోయశో విభవసారము హంసకు మాన్పజాలునే?"

జనకమహారాజువంటి జ్ఞానయోగులు రాజ్యం చేసిన భారతదేశం ప్రపంచ రాజ్యాలలో పరమహంస. భారతమాతకీ జై! వందే మాతరం! ★